# రగడ విరగడ

"ఏయ్... నిన్నే ఈలా రా?" అన్నాడు మూర్తి.

లోపలనుండి "ఎందుకండి? అన్నం వార్చాలి" అన్నది శ్రీదేవి.

"రమ్మంట్టుంటే ఏమిటా పెంకి సమాధానము?" అన్నాడు మూర్తి.

"అబ్బ వుండండి? అన్నం మెత్త పడుతుంది" అన్నది శ్రీదేవి.

"నీకేమన్నా పొగరా...రమ్మంటుంటే" అన్నాడు మూర్తి.

"ఏమిటండి? పొయ్యిమండక నేను సతమతమవుతుంటే!" అన్నది శ్రీదేవి.

"ముందు వస్తావా? రావా?" అన్నాడు మూర్తి.

"అబ్బ! ఉండండి! వస్తున్నాను..." పొయ్యిలోని పొగకు కళ్ళనుండి నీరు కారుతూంది. "ఏమిటండి?" అన్నది శ్రీదేవి.

"ఏమిటా దరిద్రము...ఎప్పుడూ ఏడుస్తూనే వుంటావు...ఛీ...నీ జన్మ తగలెయ్య...నీ బ్రతుకు ఎప్పుడింతేలే..." అన్నాడు మూర్తి.

"సరేలెండి? ఎవరన్నా వింటే నవ్వుతారు...ఏమిటి? చెప్పండి?" అన్నది శ్రీదేవి.


"ఎంత నంగనాచిలాగ అడుగుతున్నావ్? దొంగతనము, రంకుతనము ఏడు ఘడియలకంటే ఎక్కువ దాగదు...తెలుసా?" అన్నాడు మూర్తి.

"అయితే నేను ఏమిచేశానని యిప్పుడు!" అన్నది శ్రీదేవి.

"నీకు తెలియదూ? .... నంగనాచిలాగ మాట్లాడుతున్నావు?" అన్నాడు మూర్తి.

నవ్వుతూ "సరే! నేను వెళుతున్నాను" అన్నది శ్రీదేవి.

"ఆగు! నాప్రశ్నకు సమాధానము చెప్పు?" అన్నాడు మూర్తి.


## నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నిశ్శాక, నిస్సత్తువ వగైరా హరించి. బలము రక్తవృద్ధి కల్గించును. 20తు, డబ్బీ రు. 3-4-0. పోస్టేజి రు.1-0-0.

వి. సి. ఏ. అండ్‌కో, (ఆయుర్వేద సమాజం)
పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా.


"ఏమిటండీ యీ ధోరణి?" అన్నది శ్రీదేవి.

"నీకు ధోరణిగానే వుంటుంది. నలుగురిలో నన్ను నవ్వులపాలు చేశావు. నీవు ఎంతకైనా సమర్థురాలివి!" అన్నాడు మూర్తి.

"చంపక చెప్పండీ? ఏం జరిగిందండి?" అన్నది శ్రీదేవి.

"ఎంత జరగాలో అంతా జరిగింది. అందరి ఆడవాళ్ళవంటిదానవుగావు నీవు... తలలు మార్చగలదానివి?" అన్నాడు మూర్తి.

"నన్ను విసిగించక చెప్పండీ? నేనేం చేశానో" అన్నది శ్రీదేవి.

"అదే నేను అడుగుతున్నాను...నీ వేం చేశావు?" అన్నాడు మూర్తి.

"మీరే చెప్పండి?" అన్నది శ్రీదేవి.

"చేసినదానిని నీవే చెప్పకపోతే...విన్నవాడను నేనా చెప్పేది. నీవు చేసినదంతా నీవే చెప్పు!" అన్నాడు మూర్తి.

## అల్లంకి చెల్లారావ్.

"ఏమిటండీ? ఇన్ని రోజులనుండి లేనిది యీ రోజు ఏమిటి? అదో రకముగా మాట్లాడుతున్నారు" అన్నది శ్రీదేవి.

నీకు అట్లాగే వినబడుతుంది. బజారుకు వెళ్ళు తెలుస్తుంది..." అన్నాడు మూర్తి.

"బజారులో అనకు నేంతపని నేనేం చేశాను." అన్నది శ్రీదేవి.

"ఏమి చేశావో...ఎవరికి, తెలుసు?" అన్నాడు మూర్తి.

"అనవసరంగా మాట్లాడకండి? ఎంతవరకు మాట్లాడాలో అంతవరకు మాట్లాడండి!" అన్నది శ్రీదేవి.

"ఏమీ...పరపురుషుని పక్కలో పెట్టుకొని పరాచికలాడవచ్చుగాని ... తాళికట్టిన భర్త ఉన్నమాట అంటే అంత ఉలుకా" అన్నాడు మూర్తి.

కళ్ళనిండా నీరు నిండుతుంది. ఏడుస్తూ "ఏమిటండీ యీ అఘాయిత్యము, మీరు తెలిసే మాట్లాడుతున్నారా? ఎందుకండీ? యీ రోజు యిలా అడుగుతున్నారు... నన్ను పరీక్షిస్తున్నారా?" అన్నది శ్రీదేవి.

"అబ్బో! మహా పతివ్రత బయలుదేరింది.. సతీఅనసూయ కదూ..." అన్నాడు మూర్తి.

"నేను కాపురానికివచ్చి ఐదు సంవత్సరములయింది కదా? ఆ మాత్రము నామనసు గ్రహించలేరా?" అన్నది శ్రీదేవి.

"సరే...నిన్ను ఎంత ప్రేమతో చూచానో...ఎన్ని కోర్కెలు తీర్చానో, నీతో ఏ విధముగా ప్రవర్తించానో అది నాకేకాక నీకుకూడా తెలుసు. నిన్ను ప్రేమించే నాకే అపరాధము తలపెట్టావు. ఇక నీకు యిక్కడ స్థానము లేదు" అన్నాడు మూర్తి.

"మీ పాదాలు పట్టుకుంటాను. ఇటువంటి మాటలనకండి. కావాలంటే నన్ను కత్తితో పొడిచి చంపండి" అని రెండుపాదాలు పట్టుకుంది శ్రీదేవి.

"నీవా...నా పాదాలు పట్టుకొని అపవిత్రము చేశావు...ఛీ...ఫో..." అని మూర్తి నెట్టాడు.

"నా బొందిలో ప్రాణముండగా నా పతినుండి నన్నెవ్వరూ విడదీయలేరు. నా ప్రాణాలు యీ పాదాలదగ్గర పోవాల్సిందే" అని ఏడుస్తూ తలను రెండుపాదాల ముందుంచింది శ్రీదేవి.


## త్వరలో తక్షాంతి???

ఏ సమయంలోనైనా అప్పుడప్పుడు ఆగినచో రోజోలా (మాత్రలు) బాగుగా పనిచేయును. క్లిష్టపరిస్థితులలోనైనాసరే. ఏవిధమైన హానిచేయక 100% గుణము గ్యారంటీ యిచ్చుచున్నాము. హెచ్చరిక:— కడుపుతోవున్నవారు దీనిని వాడిన ఎబార్షనుజరుగును గాన అట్టివారు వాడరాదు. సామాన్యమైనది.రు.7-2-0. శక్తివంతమైనది రు 20-4-0 మాత్రము.

రోజౌషధాలయ, షహర్‌పూర్, కలకత్తా-38.



## కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి మీ ఆరోగ్యం రక్షించును చింతఅనవసరం వెల (సాదా) రు. 3/-
(స్పెషల్) రు. 5/-
(ఎక్‌స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Pauliappan st, Seven wells
Madras - 1.



# ★ రగడ విరగడ ★

"నిన్ను దయతలిస్తే నీపాపములో భాగం పంచుకోవలసివస్తుంది. నీవు చేసినపనికి నిన్ను భగవంతుడైనా క్షమిస్తాడా?" అన్నాడు మూర్తి

"మీరు ఎన్నయినా అనండి...నేను ఏ పాపమూ ఎరగను...మీమీద ఒట్టు" అన్నది శ్రీదేవి.

"ఓహో...నేను బ్రతికి వుండటముగూడ ఇష్టములేదన్న మాట!" అన్నాడు మూర్తి.

"నన్ను ఎందుకింత బాధపెడతారు. కత్తితో పొడవండి. హాయిగా ప్రాణాలు విడుస్తాను" అన్నది శ్రీదేవి.

"హాయిగా...నీ ఇష్టము వచ్చిన చోటుకే వెళ్ళు...నిన్ను నీపాపానికే వదులుతున్నాను. ఏ చేతులతో నిన్ను అలంకరించానో ఆచేతులతోనే నిన్ను నాశనము చేయలేను. పాప పుణ్యాలు విచారించే భగవంతుడు నీకు తగిన శిక్ష విధిస్తాడు. ఇక నీముఖము నాకెన్నటికీ చూపించకు పో..." అన్నాడు మూర్తి.

"నన్ను అట్లా అనకండి.. నేను ఏపాపం ఎరగను.. మిమ్మలను విడిచి ఒక్కరోజు కాదుగదా...ఒక్క నిమిషమైనా బ్రతక గలనా? నన్ను విడవకండి. మీపాదాలు పట్టుకుంటాను. మీరు ఏ పరీక్ష పెట్టినా, దానికి నిలుస్తాను. నన్ను మాత్రము విడవకండి... ఏమండీ మీకు పుణ్యముంటుంది. అనండీ విడవనని అనండీ...ఏమండీ...మిమ్మల్నే నండి, నా వేపుచూడండి...నేనునిర్దోషిని... నా ముఖము చూడండి...నేను పోను... మిమ్మల్ని విడిచి పోను..." అన్నది శ్రీదేవి.

"నన్ను యికనైనా విసువదలచుకో లేదా...నీకు పదివేలనమస్కారాలుచేస్తాను. వెళ్ళు నాకళ్ళముందునుండి. నన్నునవ్వులపాలు చేయకు...కావాలంటేనీకు ధనమిస్తాను..." అన్నాడు మూర్తి.

"ఆగండి...మీ ధనానికి...ఆశించ లేదు.. నన్ను నిలువునా చీల్చినాసరే...నామీద మాత్రము అపనిందవేయకండి. మీ పాపము మీరే అనుభవిస్తారు. ఒకనాటికి పశ్చాత్తాప పడకపోరు..." అన్నది శ్రీదేవి.

"ఈ వేదాంతాలకేమిలే ... పోతావా పోవా..." అన్నాడు మూర్తి.

"పోను...ముమ్మాటికీపోను..." అన్నది శ్రీదేవి.

"ఏంచేస్తానో తెలుసా..." అన్నాడు మూర్తి.

"ఏమన్నా చెయ్యండి...చంపినాసరే.." అన్నది శ్రీదేవి.

"నాదగ్గర నీ పప్పులుడకవు...వెళ్లు ముందర..." అన్నాడు మూర్తి.

"వెళతాను"...ఆలోచించి "అయితే వుండండి" అని తలనుస్తంభానికి వేసి బాదుకోబోయింది శ్రీదేవి.

"ఆగుదేవీ...నిన్ను బాధపెట్టినందుకు నన్ను క్షమించు..." అన్నాడు మూర్తి.

"నిజమా...ఎంతమాట...నన్నే మీరు క్షమించండి" అన్నది శ్రీదేవి.

"ఇదంతా కలగామర్చిపో...నేను నిన్ను ఎంతో బాధపెట్టాను. లే" అని లేవదీసి కళ్ళనీళ్లను తుడుస్తూ "ఎందుకు అంతభయము. ఈ చిన్న విషయానికి యింత దుఃఖించాలా" అన్నాడు మూర్తి.

"ఇంక ఎప్పటికీ యిలాటిమాటలు మాట్లాడనని చేతిలో చెయ్యివెయ్యండి" అన్నది శ్రీదేవి గట్టిగా కౌగలించుకుంటూ.

వీపునిమురుతూ "నిన్ను విడచి నేను బ్రతుకగలనా...ఎంత అమాయకురాలివి... అసలుసంగతి చెప్పనా" అన్నాడు మూర్తి.

"చెప్పండీ?" అన్నది శ్రీదేవి.

"రేపునాటకములో వేషము వేస్తున్నాను" అన్నాడు మూర్తి.

"వేస్తే?" అంది శ్రీదేవి.

"యిపుడు నేను మాట్లాడినదంతా నాపోర్షన్" అన్నాడు మూర్తి.

"చంపారు. అయితే ముందు ఎందుకు చెప్పలేదు" అన్నది శ్రీదేవి.

"చెప్తే...ఆభావాలునీకురాకపోవును... నీకురాకపోతే నాకురావు" అన్నాడు మూర్తి.

"ఇదంతా నటనా? ఎంతబాగా నటించారండి! నిజమనుకొని చచ్చానంటే నమ్మండి. రేపుడ్రామాలో మీ దేఫష్టు ప్రయిజు ఆ ప్రయిజు నాకేయివ్వాలండి" అన్నది శ్రీదేవి.

"ఆ ప్రయిజు రేపు...యీనాటికి ప్రయిజు" అని ముద్దుపెట్టుకొన్నాడు మూర్తి. ★